విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

రహదారుల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - కలిదిండి: నియోజక వర్గంలో రవాణా సౌకర్యాలు మెరుగు పరిచేందుకు రహదారులు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని కొండంగి, పెద్దలంక రహదారి మరమ్మతు లకు కొండంగిలో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయాణ రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రూ 2.25 కోట్లతో 8 కిలోమీటర్లు కొండంగి, పెద్దలంక రహదారుల మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈఈ విజయ శేఖర్, ఎంపీపీ చందన. ఉమా మహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ బనాల. బ్రహ్మాజీ, వైస్ చైర్మన్ పాము. రవికుమార్, సర్పంచి తిరుమల శెట్టి. జ్యోతి, ఎంపీటీసీ ఇమ్మా నేని. లక్ష్మణరావు, వైకాపా మండల పార్టీ అధ్యక్షులు తిరుమాని. రమేష్, సిహెచ్. బుజ్జి, పడవల. శ్రీను తదితరులు పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధిలో ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర - లింగపాలెం : గ్రామాల అభివృద్ధిలో ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశ సిబ్బంది పాత్ర ప్రత్యేకంగా ఉండాలని ఎంపిడిఓ ఆశీర్వాదం అన్నారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికపై జరుగుతున్న శిక్షణా తరగతులు గురువారంతో ముగిశాయి. చివరి రోజు ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ఎంత అవసరమో గ్రామాలలో నివసించే ప్రజలు ఆరోగ్యంగా ఉండటం అంతే ముఖ్యమని ఈయన అన్నారు. ప్రజల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ సిబ్బంది శ్రద్ధ వహించాలని తెలిపారు. వీరు చేయాల్సిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పంచాయతీరాజ్ విస్తరణ అధికారి జె.ఎం.రత్నకుమార్, వెలుగు ఏపీఎం కమలకుమారి, ఉపాధి ఎపిఓ మల్లేశ్వరరావు, పంచాయతీరాజ్‌ఏ ఎఇ కె.జగన్నాథరావు, రీసోర్స్‌పర్సన్స్ భవాని, భాస్కర్ తదితరులు పలు సూచనలు చేశారు.

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - లింగపాలెం : సుందరరాజుపేటలో పనిచేసిన విశ్రాంతి ఉపాధ్యాయురాలు బెర్నదత్తు ఈమె తల్లిదండ్రులు బాలస్వామి, జోజమ్మల జ్ఞాపకార్థం వెలుగులపల్లిలో 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు.

వేగంగా ధాన్యం సేకరణ

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో 1556 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి సేకరించినట్టు మండల వ్యవసాయ శాఖాధికారి మురళీకృష్ణ తెలిపారు. మండలంలో 250 మంది రైతుల నుంచి వీటిని కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్టు పేర్కొన్నారు. మరో 700 మెట్రిక్ టన్నుల ధాన్యం ఎగుమతులకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ ధాన్యం సేకరణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు 21 రోజుల్లో వారి ఖాతాలలో నగదు జమ అవుతుందని వ్యవసాయ శాఖాధికారి వివరించారు.

నేటి నుంచి శ్రీవారి ధనుర్మాస ఉత్సవాలు

విశాలాంధ్ర - ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 16వ తేదీనుండి వచ్చే నెల 15వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాదికారి వేండ్ర త్రినాధరావు పేర్కున్నారు. నెలరోజుల పాటు శ్రీవారి ఆలయ ముఖమండపంలో తిరుప్పావై కార్యక్రమం జరిపిస్తామని తెలిపారు. ఈనెల 17నుండి జనవరి 15వరకు ప్రతిరోజు గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. జనవరి 2వతేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారదర్శనం నిర్వహిస్తామన్నారు. జనవరి 16న గిరిప్రదక్షిణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు పైకార్యక్రమాల్లో పాల్గొనాలని ఈవో కోరారు

చిన్నారుల భవిష్యత్తు కోసం నాడు నేడు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: చిన్నారుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి జగన్ నాడు నేడు పథకాన్ని ప్రవేశపెట్టారని కొయ్యలగూడెం మండల అధ్యక్షులు గంజిమల రామారావు పేర్కొన్నారు. మండలంలో దిప్పకాయలపాడు గ్రామంలో గురువారం నాడు నేడు నిధుల ద్వారా రూ.16 లక్షలతో నూతనంగా నిర్మించే అంగన్వాడి కేంద్రానికి ఎంపీపీ రామారావు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి పనులను చిన్నారుల తల్లిదండ్రులు గుర్తించి చిన్నారులను ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలకు, పాఠశాలలకు పంపించాలని వారి భవిష్యత్తుకు బంగారు బాటలను వేయడానికి తల్లిదండ్రుల కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సున్నం శాంతకుమారి, సిడిపిఓ స్వర్ణకుమారి,సూపరవైజర్ నయోమి రాణి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల ధర్నా

విశాలాంధ్ర- తణుకు: వాలంటీర్లను కించపరిచే విధంగా తప్పుడు వార్తలు రాయడానికి ఖండిస్తూ గురువారం స్థానిక నరేంద్ర సెంటర్ వద్ద వాలంటీర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు చేరవేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్న తమపై అసత్య ఆరోపణలు చేయడం చాలా బాధాకరమన్నారు. ఇటువంటి దుష్ప్రచారం వల్ల తమ మనోభావాలు దెబ్బతింటాయన్నారు. కులమతాలకు పార్టీలకు అతీతంగా ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థ పై విష ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వలంటీర్లు ఉన్నమట్ల ప్రదీప్, నక్కా రవి, డి. శివ, కిరణ్, జగదీష్,సాయి, సూరిబాబు, అధికారి చిన్నారి, అనంతలక్ష్మి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర-ముసునూరు : గడిచిన మూడు న్నర సంవత్సరాల కాలంలో వైఎస్సార్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి విషయంలో పూర్తిగా నష్టపోయామని ముసునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేవినేని బలరామ్ అన్నారు.గురువారం మండలంలోని ముసునూరు టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మరి ముఖ్యంగా యువతకు ఉపాధికల్పించే విషయంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. నూతనంగా రావాల్సిన కంపెనీలు రాకపోవడం కాకుండా ,పాత కంపెనీలు కుడా మన రాష్ట్రం నుండి తరలిపోతున్నాయన్నారు. యువతను డ్రగ్స్‌మత్తులో ముంచి,పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాకనాటి సీతారామ్,కేండేటి బాబి,తోట శ్రీనివాసరావు, గారపాటి నరిసింహారావు,మద్దాల జాను, పి.వీరాంజనేయులు, మానికల శ్రీను పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం నిరుపమానం

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : ఆంధ్రరాష్ట్ర సాధనకై అమరుడైన అమరజీవి కీ.శే. పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సభ ఏలూరు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబుతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన చేసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ మహనీయుడైన పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం నిరుపమానమైనదన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఇన్‌చార్జి కె. పెంచల కిషోర్, జెడ్ పి సిఇఓ రవికుమార్, బి.సి. కార్పొరేషన్ ఇడి ఎన్. పుష్పలత, బి.సి. వెల్ఫేర్ ఆఫీసరు ఆర్.వి. నాగరాణి, డిఆర్‌డిఏ పిడి విజయరాజు, సోషల్ వెల్ఫేర్ జేడి మధుసూధనరావు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనరు ఎస్.కె. సాహిద్, ఆర్.డబ్ల్యుఎస్ఇ ఎం.వి.వి. సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొని పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

మహా పురుషుడు పొట్టి శ్రీరాములు
జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర - భీమవరం : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి పొట్టి శ్రీరాములు అమరజీవిగా మనందరి మదిలో చిరస్థాయిగా మిగిలారని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు.గురువారం పొట్టి శ్రీరాములు 70వ వర్థంతి సందర్భంగా జిల్లా కలెక్టరు కార్యాలయ

సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టరు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేషకృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అన్నారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని, యువత ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టరు అన్నారు.

ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలు అర్పించిన ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసి రాజు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి గణపతిరావు, ఇతర జిల్లా అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

శాటిలైట్ ప్రీమియర్ లీగ్

విశాలాంధ్ర- ఏలూరు : ఉత్సాహంగా శాటిలైట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఏలూరు ఆశ్రమ వైద్య కళాశాల క్రికెట్ మైదానంలో ఉత్సాహంగా నిర్వ హించారు. గురువారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా శాటిలైట్ ఛానల్స్ పాత్రికేయుల ఆధ్వర్యంలో నిర్వహించిన శాటిలైట్ ప్రీమియర్ లీగ్‌ను దెందు లూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ శాటిలైట్ ఛానల్స్ పాత్రికేయ బృందం చక్కటి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు.క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి టోర్నమెంట్ లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. నిత్యం వార్తా సేకరణలో పనిచేసే పాత్రికేయులు కొంత ఆటవిడుపుగా ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహించ దం ద్వారా ఆహ్లాదాన్ని పొందవచ్చన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్‌బాబు మాట్లాడుతూ ప్రతిరోజు తమ వృత్తిలో ఎంతో బిజీగా ఉండే పాత్రికేయులకు ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్లలో పాల్గొనడం ద్వారా కొంత ఉపసమనం, స్నేహపూరిత వాతావరణం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం వైద్య కళాశాల సిఇఓ హనుమంతరావు, శాటిలైట్ ఛానల్స్ స్టాఫ్ రిపోర్టర్లు, కెమేరామేన్ లు, రిపోర్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర - తణుకు : పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఇది ప్రభుత్వ లక్ష్యమని పౌరసరఫరాలు, విని యోగదారుల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం తణుకు పట్టణంలో 26 వ వార్డు చర్చి రోడ్డు సచివాలయం నుంచి 62వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలు ప్రాంతాలలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో గడప గడపకి తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మంత్రి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్ లు, డైరెక్టర్లు, కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

రగ్గుల వ్యాపారి మృతి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: రగ్గుల వ్యాపారి మృతి చెందిన సంఘటన కొయ్యల గూడెం పట్టణంలో గురువారం చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విక్రమ్ సింగ్(23) తండ్రి గౌరీలాల్, విక్రమ్ సింగ్ కు భార్య ఎనిమిది నెలల పాప ఉన్నారు. కొయ్యలగూడెం పట్టణంలో జంగారెడ్డిగూడెం రోడ్డులోని ఒక షాపులో రగ్గుల వ్యాపారం నిర్వహిస్తున్న విక్రమ్ సింగ్ మృతి చెందాదని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ విష్ణువర్ధన్ తెలిపారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో రామకృష్ణయ్య పాఠశాలకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర - నూజివీడు టౌన్: నూజివీడు మండల స్థాయి పరిధిలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో గొల్లపల్లి శ్రీఅన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థాన సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి. రాధిక రాణి గురువారం ప్రకటన లో తెలిపారు. మంకీ గన్ ఎగ్జిబిట్ తో ప్రథమ స్థానం సాధించి డివిజన్ స్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బి. శ్రావణ్ త్రివేద్, ఎన్. గణేష్ కుమార్ లను ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన సైన్స్ ఉపాధ్యాయులు నాగిరెడ్డి, శివ నాగమణి, మనోహరంలను విద్యా కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

చెత్త వాహన బ్యాటరీలు అపహరణ

విశాలాంధ్ర - లింగపాలెం : భోగోలు పంచాయతీలో చెత్త సేకరణ వాహనంలోని నాలుగు బ్యాటరీలను అపహరించారు. వీటి విలువ దాదాపు రూ. 35 వేలు ఉంటుంది. చెత్తను తీసుకువెళ్ళే మోటారు వాహనాల బ్యాటరీలను అపహరించడంపై సర్పంచ్ తాడేపల్లి శాంతారావు పోలీసులకు, మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని ఈ వాహనాలకు రక్షణ కల్పించాలని సర్పంచ్ కోరారు.

న్యూ గురజ స్లూయిస్ తాత్కాలిక అడ్డుకట్టకు నిరంతర పర్యవేక్షణ

విశాలాంధ్ర- ముదినేపల్లి: మండలంలోని గురజ ఛానల్ కు సంబంధిత వ్యవసాయ భూములకు పోలరాజ్ కెనాల్ కి.మీ. 66.611 వద్ద కుడి ప్రక్కన ఉన్న న్యూ గురజ స్లూయిస్ ద్వారా నీరు సరఫరా చేస్తున్నట్టు జలవనరుల శాఖ ముదినేపల్లి సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.జె.వి. కిషోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్ట్ పైప్, షట్టర్ మెకానిజం శిథిలమైనందున ప్రత్యామ్నాయంగా నీరు అవసరం లేనప్పుడు న్యూ గురజ స్లూయిస్ హెడ్‌ని తాత్కాలికముగా అడ్డుకట్ట వేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 12వ తేదీ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు న్యూ గురజ సూయిస్ తాత్కాలిక అడ్డు కట్టని ఓపెన్ చేశారని కొంతమంది రైతులు ఈనెల 13వ తేదీన తమకు సమాచారం అందించారన్నారు. సమాచారం అందిన వెంటనే సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి వెంటనే ఓపెన్ చేసి ఉన్న న్యూ గురజ సూయిస్‌కు తాత్కాలిక అడ్డుకట్ట వేయించి నీరు వెళ్ళకుండా చేయడం జరిగిందన్నారు. తదుపరి దానిని ఎవరు ఓపెన్ చేయకుండా నిరంతరం పర్యవేకిస్తున్నామన్నారు. మరల ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా త్వరితగతిన షట్టర్ మెకానిజం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

మార్టేరులో పడకేసిన ప్రభుత్వ వైద్యం

విశాలాంధ్ర - పెనుమంట్ర : ప్రాథమిక వైద్య సేవలు కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం నెల కొంది. ఆరోగ్య కేంద్రాలకు వైద్యులు, సిబ్బంది సక్ర మంగా హాజరు కావడం లేదు. మార్టేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఇద్దరు వైద్యులు ఉండగా ఒక డాక్టర్ వివాహ విషయమై సెలవులో ఉండగా మరొక డాక్టర్ కూడా సెలవు తీసుకోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులను సిబ్బంది తమకు తెలిసిన వైద్యం చేసి రోగులకు మందులు అందిస్తున్నారు. ఆసుపత్రిలోవిధులకు ఆలస్యంగా వస్తున్నారు. మధ్యాహ్నానికి ఇంటికి వెళుతున్నారు. 24 గంటలు పని చేయవలసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సాయంత్రానికి మూతపడుతున్నాయి. ఆసుపత్రి స్థాయి పెరిగినా వైద్య సేవలు ప్రాథమిక స్థాయిలోనే ఉన్నాయి.వీటిపై పర్యవేక్షణ పూర్తిగా కోరబడింది. జ్వరం, తగ్గు, జలుబు వచ్చి గ్రామీణులు పట్టణాలకు ప్రైవేటు వైద్యానికి పరుగులు తీస్తున్నారు. ఇకనైనా రానున్న రోజుల్లో పనితీరు మారాలని మెరుగైన వైద్యం పేద ప్రజలకు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మకం

విశాలాంధ్ర -నూజివీడు : సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మకమైనదని నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు కొనియాడారు. గురువారం చాట్రాయి మండ లం చనుబండ పంచాయతీ సూరంపాలెంలో చనుబండ రెండవ సచివాలయం నూతన నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొదటిసారిగా సచివాలయ వ్యవస్థను ప్రారంభించి నిరుపేదల ఇంటి ముంగిటకు పాలన తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందని కొనియాడారు. రాజకీయాలకు కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ జగన్ కి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఏపి కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవ రెడ్డి, ఎంపిపి లంకానిర్మల, చనుబండ పంచాయతీ సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి కృష్ణా రావు, పాలెం ఎంపిటిసి చింతగుంట్ల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు చెలికాని బాబ్జి ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, జల్లేపల్లి పరమేశ్వరరావు, వంకిణీ వెంకటేశ్వరరావు, ములగలపాటి శ్రీనివాసరావు, దిరిశాల చిన్నబాబు, విస్సంపల్లి రామ కృష్ణ, వనమావాసు తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర -ఏలూరు : జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా 2వ రోజు గురువారం విద్యుత్ ఇంధన పొదుపు గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు ఎపిఈపిడిసిఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ టి.శశిధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్ ఆర్ పేట్ విద్యుత్ భవన్ లో నిర్వ హించిన ఈ పోటీలలో 200 విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి చిత్రలేఖనం ద్వారా తెలిపారన్నారు. పోటీలలో విజేత లకు వారోత్సవాల ముగింపు రోజైన ఈనెల 20న ఏలూరు విద్యుత్ భవన్ లో బహుమతులు అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది ,వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KAURU MANGA DEVI** (New Name) **W/o. KAURU SRINIVAS,** Previously called **CHELLU BOINA MANGA** (Old Name), D.No.2-83, Penumarru, Elamanchili Mandal, West Godavari District - 534268, A.P., Have Changed my name **CHELLUBOINA MANGA** (Old Name) to **KAURU MANGA DEVI** (New Name) Hence after all my Documents and Correspondence will be continue with my new name **KAURU MANGA DEVI.**

21న విజయవాడలో భూ సాధన రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర - ఏలూరు : ఈనెల 21వ తేదీన విజయవాడ మొగల్రాజపురం సిద్ధార్థ అకాడమీ ఆడిటోరియంలో భూసాధన రాష్ట్ర సదస్సు జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్ళపల్లి వసంతరావు, బండి వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘాలు, కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితంగా భూసంస్కరణలు, అటవీ చట్టాలు అమలుకు సంబంధించి చర్చించి కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. కోనేరు రంగారావు కమిటీ సిఫారసులు నవరత్నాలలో చేర్చి అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అధ్యక్షతన జరిగే సదస్సులో విశ్రాంత ఐఏఎస్ అధికారి కె. రాజు, బికెఎం యు జాతీయ నాయకులు నాగేంద్రనాథ్ ఓఝా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో గ్రామీణ కష్టజీవులు, వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని కోరారు.

ఆర్టీసీలో కారుణ్య నియామకాలు
జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో ఆర్టీసీలో పనిచేస్తూ కోవిడ్, ఇతర కారణాల వల్ల దురదృష్టవ శాత్తు మృతిచెందిన ఉద్యోగుల కుటుం బాల్లో అర్హులకు కారుణ్య నియామ కాలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాల యంలో 11 మంది ఆర్టీసి ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామక పత్రాలను కలెక్టర్ వె.పసన్న వెంకటేష్ అందజేశారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు తమ కుటుంబసభ్యులకు అన్నివిధాల ఆసరాగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, భీమవరం, ఏలూరు డిపిటిఓలు ఎ. వీరయ్యచౌదరి, ఎస్.వి.ఆర్. వరప్రసాద్, కార్యాలయ సూపరింటెండెంట్ పి. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్ వ్యవస్థను పటిష్ట పరచాలి
- జిల్లా ఎస్పి య.రవి ప్రకాష్

విశాలాంధ్ర -భీమవరం టౌన్: జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన భీమవరం జిల్లాకి ఏ ఆర్. డిఎస్పిగా పదవీ బాధ్యతలను స్వీకరించిన ఎంవివి సత్యనారాయణ గురువారం జిల్లా ఎస్పి యు. రవి ప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన ఏఆర్ వ్యవస్థను పటిష్ట పరచాలని, ఉద్యోగ నిర్వహణలో సిబ్బంది సంక్షేమానికి పెద్ద పీట వెయ్యాలన్నారు.సిబ్బంది ఉద్యోగ నిర్వహణలో ఎటువంటి అలసత్వానికి ఆస్కారం ఇవ్వకుండా ఉద్యోగ నిర్వహణ చేస్తూ జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని ఎస్ పి తెలియజేశారు.

పెదనింద్రకొలను గాంధీ భవనం పునః ప్రారంభం

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామంలో ఉన్న మహాత్మాగాంధీ భవనం శుక్రవారం పునః ప్రారంభిస్తున్నట్లు జిల్లా సర్వోదయమండలి సంయుక్త కార్యదర్శి సాగిరాజు జానకి రామరాజు గురువారం తెలిపారు. ఈ భవనాన్ని స్వాతంత్ర సమరయోధులు విద్యాదాత గాంధేయవాది మాజీ మంత్రి చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు 1968 సంవత్సరంలో ఈ భవనాన్ని పార్లమెంటు నమూనాతో నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. మూర్తి రాజు 104 జయంతి పురస్కరించుకుని ఈ భవనం పునః ప్రారంభానికి దేవాదాయ శాఖ మంత్రి కొట్టి సత్యనారాయణ, మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు(వాసు బాబు), పాతపాటి సర్రాజు, ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఆర్డీవో కిషోర్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సర్వోదయమండలి ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు ,వివిధ పార్టీనాయకులు,అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక

విశాలాంధ్ర-టి.నరసాపురం: ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వ యంతో గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికను రూపొందించాలని మండల అభివృద్ధి అధికారి ఎస్.తిరుపతి స్వామి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీలు స్వయం సమృద్ధి సాధించడానికి స్థానిక వనరులను ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ లో ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల నుండి వచ్చిన వినతులను పరిగణనలోకి గ్రామ సభ ద్వారా ఆమోదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్,ఎపిఓ శ్రీనివాస్, పిఆర్ఎఇ సంపత్ కుమారి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

23న బుట్టాయిగూడెంలో ఉద్యోగమేళా

విశాలాంధ్ర - ఏలూరు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ,సీడాప్,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో జెడ్ పి హైస్కూల్, బుట్టాయగూడెం నందు ఈనెల 23 శుక్రవారం న మెగా జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో మెగా జాబ్ ఫెయిర్ కి సంబంధించిన కరపత్రం ను జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో సుమారు 14 కంపెనీలు పాల్గొంటాయని, 1000 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ మెగా జాబ్ ఫెయిర్‌కు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ , ఇంజినీరింగ్, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-35 సంవత్సరాల వయసు గల వారు అర్హులని తెలిపారు. ఈ జాబ్ మేళాని అర్హత కలిగిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజి రావు మాట్లాడుతూ ఈ జాబ్ మేళకు సంబంధించిన ఇతర వివరాలకు 9666322032,8639980807ను 9988853335 నంబరులో సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.విజయ రాజు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిరోధక చట్టం పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఏలూరు ఆధ్వర్యంలో గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధక చట్టంపై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి జి. రాజేశ్వరి మాట్లాడుతూ తెలిసి తెలియక మాదకద్రవ్యాలను ఉపయోగించినా లేదా రవాణాకు సహకరించినా నేరస్తులుగా పరిగణించబడుతుందన్నారు. దీనికి చట్టపరమైన కఠినమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. విద్యార్థులు అపరిచితులతో జాగరుకులై మెలవగాలని తెలియజేశారు, ఏమైనా కేసులలో భాగస్వాములైన భవిష్యత్తుకు తీర నష్టం జరుగుతుందని, విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి మంచి భవిష్యత్తు వైపు నడుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ పి. వెంకటేశ్వరరావు, కళాశాల సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

ధాన్యం కల్లాలపైనే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - ఏలూరు : రైతులు పండించిన ధాన్యాన్ని కల్లాలపైనే కొనుగోలు చేయాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పవరుపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతుల కష్టాన్ని దళారులు, మిల్లర్లు దోచుకోకుండా రైతులకే దక్కేటట్లు ధాన్యం కొనుగోలు విధానాన్ని ప్రవేశపెట్టామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రకటించిందని, ఆచరణలో ఇందుకు విరుద్ధంగా సాగుతోందన్నారు. జిల్లాలో 3.80 లక్ష మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా నేటికీ 1 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారు. కొనుగోలు చేసిన 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని చెప్పారని, రూ. 200 కోట్ల ధాన్యం కొనుగోలు చేయగా ఇంత వరకూ రూ.68కోట్లు జమ చేయడం శోచనీయమన్నారు. నెల రోజులు దాటినా నేటికీ డబ్బులు చెల్లించలేద న్నారు. ఒక ప్రక్కన క్షణ క్షణానికి మారిపోతున్న వాతావరణం, మరో ప్రక్కన ప్రభుత్వ నిబంధనల వల్ల రైతులు తమ పంటను కాపాడుకోవడం, మిల్లులకు చేర్చడం పెద్ద యజ్ఞంలా మారించన్నారు. కోసిన పంటను నారాల తరబడి కల్లాలమీదే ఉంచుకొని కాపాడుకోవలసిన దుస్థితి ఎదురవుతోందన్నారు.చివరికి సరిపడా సంచులు సరఫరా చేయడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ధాన్యం ఉత్పత్తిలో కూడా నిబంధనలు విధించి 60 సంచులకు మించి అవ్వకపోవడం, ఇచ్చే సంచులు చికికిపోయి నాణ్యత లేనివి ఇవ్వడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.కిషోర్ పాల్గొన్నారు.

దిగజారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుందని రాష్ట్రాన్ని పరిపా లించే వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను అయోమయంలో పడేలా చేసిందని టిడిపి సీనియర్ నాయకులు పరిమి రాంబాబు పేర్కొన్నారు. మండలంలో రామనజపురం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్రమళ్ళ రాజు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్ర ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో నిలువు దోపిడీ చేస్తున్నారని రాష్ట్ర అభివృద్ధిలో వైసిపి ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. క్లస్టర్ ఇంచార్జ్ పారేపల్లి నరేష్ మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిగా ప్రతి ఒక్కరూ ఎన్నుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసారపు వెంకటేశ్వరరావు , మల్ల బత్తుల, చిన్న రాజు, తుమ్మల నాగు, సంగోజు శ్రీను, సూరపురెడ్డి నాగు, కోనే శ్రీను మహిళలు పాల్గొన్నారు.

ధాన్యం ఎగుమతి చేయించండి

విశాలాంధ్ర - చాట్రాయి: లారీలు రప్పించండి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎగుమతి చేయించండి రైతులు నరకయాతన పడుతున్నారు అంటూ తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు సిహెచ్ విశ్వనాథరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతు భరోసా కేంద్రాల ఆధ్వర్యంలో ప్రారంభించిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. ధాన్యం కాటా వేసిన తర్వాత ఎన్నిరోజులు గడుస్తున్నా లారీలు రావడంలేదన్నారు. ఇటీవల వచ్చిన వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని రక్షించుకోవడానికి కనీస రక్షణ సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. రాత్రింబవళ్లు భార్యా పిల్లలతో రైతులు నరకం చూశారన్నారు. లారీలు వెంటనే రప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మోరంపూడి రమేష్, రాయవరపు పుల్లారావు, కంచర్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో ఇదేంకర్మ

విశాలాంధ్ర-వీరవాసరం: వైసీపీ ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నందున రాష్ట్రవ్యాప్తంగా ఇదేంకర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జి తోట సీతారామలక్ష్మీ అన్నారు. వీరవాసరం గ్రామ అధ్యక్షుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపల్లి వెంకట్ ఆధ్వర్యంలో ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని గురువారం వీరవాసరంలో నిర్వహించారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో పక్కా సిమెంట్ రోడ్లు, మురుగునీటి డ్రైనేజీలు నిర్మాణం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవని, ప్రస్తుత ప్రభుత్వంలో పరిసరాలను పరిశుభ్రం చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇదేంకర్మ డ్రైనేజీలకని వాపోతున్నారన్నారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజా

సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా నడుస్తుందని స్థానిక ప్రజల సమస్యలను స్వచ్ఛందంగా తెలపడానికి ముందుకు వస్తున్నారని వివరించారు. జిల్లా అధికార ప్రతినిధి క్లస్టర్ ఇంచార్జ్ వీరవల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ వీరవాసరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. వీరవాసర గ్రామ అధ్యక్షుడు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపల్లి వెంకట్ మాట్లాడుతూ భీమవరం నియోజవర్గం 1వ క్లస్టర్ యూనిట్లలోని బూత్ ల వారీగా ప్రతి ఇంటి వద్దకువెళ్లి వారి సమస్యలను నమోదు చేసి ఆ పత్రాలను నియోజకవర్గ కార్యాలయానికి పంపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మైలాబత్తుల ఐజాక్ బాబు, వీరవాసరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కముజు హరిబాబు, టిడిపి నాయకులు యరకరాజు గోపాలకృష్ణరాజు, కడలి వాసు, ఆకుల బాలరాజు కుక్కల సత్యనారాయణ, మామిడిశెట్టి సత్యనారాయణ కడలి నెహ్రూ, పంపన సుధాకర్ వీరవల్లి గణేష్, తమ్మినీడి నాగేశ్వరరావు, కొడమంచిలి లక్ష్మీనారాయణ, గణేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

విశాలాంధ్ర-భీమవరం : పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్‌పి యు. రవిప్రకాష్ పూలమాలవేసి ఘన నివాళులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అమరజీవి, స్వతంత్ర సమరయోధుడు శ్రీపొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు అనే అసాధ్యమైనటువంటి సమస్యను కూడా శాంతియుత నిరసన ద్వారా సుసాధ్యం చేయవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి, అజరామరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి. సిఐ ఆకుల రఘు, డి.ఎస్.పి. రిజర్వు యం. సత్యనారాయణ, డిపిఒ. ఎఒ రామ్ మోహన్, రిజర్వు పోలీస్ సిఐ శ్రీకాంత్, డిసిఆర్ బి సిఐ ఇతర రిజర్వ్ ఎస్ఐలు సిబ్బంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణపవరంలో: అప్పట్లో తమిళనాడులో కలిపి ఉన్న ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడడానికి కృషిచేసిన పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆయన ప్రాణాలను అర్పించారని ప్రముఖ న్యాయవాది గుడ్ల వెంకట కృష్ణారావు అన్నారు. గురువారం గణపవరం మండలం పిప్పర శాఖ గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు 70 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వి. రంగారావు, ఇందుకూరి వెంకట నరసింహ రాజు(ఐవిరాజు), గ్రామ పెద్దలు ,చదువరులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : టిడిపి మండల ఉపాధ్యక్షుడు నిమ్మగడ్డ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణ అధ్యక్షతన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక కన్నాపురం రోడ్డులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహాని వద్ద నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాసరావు హాజరయ్యారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టి ప్రత్యేక ఆంధ్రా ను సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, మేకల నాగేంద్రప్రసాద్, రాచూరి మదన్ పట్టణ ఉపాధ్యక్షుడు పులపల్లి

వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

తణుకులో : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా తణుకు కోర్టు ఆవరణలో ఉన్న శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు , తదితరులు

పాల్గొన్నారు.

టి.నరసాపురంలో: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని టి నరసాపురం గ్రామ కమిటీ ఆర్య వైశ్య సంఘం కార్యదర్శి అద్దంకి రవి తెలిపారు. టి నరసాపురంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ముందుగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర ప్రదేశ్ అవతరణ కోసం నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహా వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ పురం శ్రీనివాస్, మందం ఆదిత్య కుమార్, మాదంశెట్టి మల్లికార్జున రావు, బచ్చు సూర్యనారాయణ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో: అమరజీవి పొట్టి శ్రీరాములు 70 వర్ధంతి సందర్భంగా టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గునుపుటి తిరుపాల్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు మూలకారకుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ఆంధ్రుల ప్రత్యేకరాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణకు నేటితో 70 ఏళ్లు పూర్తవుతున్నాయని భాషప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాన్ని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, నాయకులు మాదాసు కనకదుర్గ సయ్యద్ నరసింహబేగం, గంటా త్రిమూర్తులు, పంతం వెంకటసతీష్ మైలాబత్తుల ఐజక్ బాబు,చిరుకురి రామకృష్ణచౌదరి, పడమట సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్ లో: డిఎన్నార్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఏవో పి రామకృష్ణంరాజు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సోమరాజు, చెరుకువాడ రంగసాయి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ చెల్లబోయిన రంగారావు, అనిల్ దేవ్, అధ్యాపకులు జ్యోతి, కె.గౌతమ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అఖండ అన్నసమారాధన

విశాలాంధ్ర- వీరవాసరం : జిలాల్లోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న నందమూరిగరువు ఆంజనేయ స్వామి హనుమద్వ్రత 57వ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలయం వద్ద అఖండ అన్నసమారాధనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని విద్యుద్దీపాలంకరణ, ప్రత్యేక పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అన్న సమారాధన సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వామివారిని వేలాదిమంది భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ నిర్వాహకులు కొప్పినీడి శ్రీనివాసరావు దంపతులచే ఆలయ పూజారి ఆద్వర్యంలో స్వామివారికి తెల్లవారుజాము నుండీ ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్వామి వారి సంకీర్తనలు, భజనలు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు కలిగిన హనుమ ఆలయం వద్ద నిర్వహించిన అన్నసమారాదనలో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద గ్రామానికి చెందిన భజన సమాజం వారిచే భజనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు, పోలీసులు దగ్గరుండి పర్యవేక్షించారు. ఆయా కార్యక్రమాలలో కమిటీ సభ్యులు కొప్పినీడి శ్రీనివాసరావు, మేకల కొండ, నక్కెళ్ల అప్పారావు, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కేసీబీఎస్‌లో పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర - కాకినాడ : ది కాకినాడ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ (కేసీబీఎస్)లో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక సూర్యారావుపేటలోని కేసీబీఎస్ ప్రధాన కార్యాలయంలో సంస్థ ఉపాధ్యక్షుడు రెడ్డి వీర రాజేంద్ర కుమార్, కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు ముత్తా మధు, ముమ్మిడి వెంకట రమణ, మేనేజర్ చీమలకొండ గంగాధరం,

ఉద్యోగులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ ఉపాధ్యక్షుడు రెడ్డి వీ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమన్నారు. సంస్థ కార్యదర్శి ముమ్మిడి గోవిందు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వంటి త్యాగధనులను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

పెదపూడిలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర - పెదపూడి : రాష్ట్రం కోసం ఆమరణదీక్ష చేసి ప్రాణ త్యాగానికి పాల్పడిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎంపీపీ కేతా తులసి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేతా తులసి మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలకు మద్రాస్ ప్రెసిడెన్సీ నుంచి ప్రత్యేకంగా తెలుగు రాష్ట్రం కావాలని. మద్రసులో 1952 అక్టోబర్ 19 బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారన్నారు. సాధరణంగా ప్రారంభమైన దీక్ష క్రమంగా ప్రజల్లో ఊపందుకుందన్నారు. ప్రజలు శ్రీరాములుకు మద్దతుగా సమ్మెలు, ప్రదర్శనలు చేశారన్నారు. రాష్ట్రం ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో చివరికి 1952 డిసెంబర్ 15న అర్ధరాత్రి ఆశయ సాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడన్నారు. జాతిపిత మహాత్మ గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు. పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ భాస్కర్, ఈఓపీఆర్డీ కె.హరికృష్ణ సత్యరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఏపీఓ నాగమణి, వైఎస్సార్సీపీ పార్లమెంటు నియోజకవర్గం బీసీ సెల్ కన్వీనర్ కేతా శ్రీను సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసు, సిబ్బంది. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లకు ఘన నివాళి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : ఆంధ్ర రాష్ట్ర పిత పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ విజేత హై స్కూల్ లో కరస్పాండెంట్ మోపిదేవి విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పొట్టి

శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత దేశ ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి విద్యార్థులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, భారత దేశంలో ఉన్న స్వతంత్ర సంస్థానాలన్నింటినీ ఏకం చేసి భారత యూనియన్ లో కలిపిన ఉక్కు మనిషి పటేల్ అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె శ్రీనివాస్, ఆర్ నరేష్, కరుణ లు మాట్లడుతూ గొప్ప గొప్ప వ్యక్తుల జీవితాలు విద్యార్థులకు మార్గదర్శకం అని పిల్లలు జీవిత చరిత్రలను చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, దివ్య పాల్గొన్నారు.

అదనపు ఖర్చుల భారం వద్దు..రవాణా కిరాయి చాలు

విశాలాంధ్ర - రావులపాలెం : ది ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం మేరకు ఈ నెల 15వ తేదీ నుంచి లారీలకు లోడింగ్, అన్ లోడింగ్, గుమాస్తా రుసుములు, ఆశీలు తదితర అదనపు ఖర్చులను లోడు చేసిన సరుకుల యజమానులే భరించాలని, ఈ నిబంధనను లారీ యజమానులంతా అమలు చేస్తారని, వ్యాపారులు, కూలీలు తమకు సహకరించాలని రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు దుగ్గన నాగరాజు ప్రకటించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలోని కోనసీమ కళ్యాణ మండపంలో బుధవారం సాయంత్రం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ సమావేశం దుగ్గన నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఉత్పత్తి దారుల నుంచి వినియోగదారులకు వస్తువులు చేరేందుకు ఉన్న సప్లయ్ చైన్‌లో లారీలు, లారీ ట్రాన్స్ పోర్టులు ఒక భాగమన్నారు. పారిశ్రామిక ఉత్పత్తులు వినియోగదారులకు చేయడంలో రవాణా రంగం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి లోడింగ్, అన్ లోడింగ్, కూలీ ఖర్చులు లేకుండా సరుకు రవాణా కిరాయిలు మాత్రమే తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాకపల్లి స్వామినాయుడు, కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మల లక్ష్మణస్వామి ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి వీర వెంకయ్య, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నందం సత్యనారాయణ, తమనంపూడి అమ్మిరెడ్డి, మేడపాటి త్రిమూర్తులురెడ్డి, కలిదిండి శ్రీనురాజు, టి. సురేంద్ర రెడ్డి, చప్పిడి వరప్రసాద్, పెదపళ్ళ కృష్ణ, అడపా గోపి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కర్రి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర - కాట్రేనికోన : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కాట్రేనికోన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెరుకు రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు గ్రంధి నానిబాబు మాట్లాడుతూ తెలుగు వారి కోసం, తెలుగు జాతి కోసం భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలని 58 రోజుల పాటు చేసిన ఆమరణ దీక్ష తెలుగు వారంతా కలిసుండాలని పోరాటం స్పూర్తిదాయకమన్నారు. మద్రాసులో తెలుగు వారిపై వివక్షను తట్టుకోలేక నా ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్ర అందించాలని చేసిన ప్రాణత్యాగం నేడు మన ఆంధ్రుల రాష్ట్రమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ గ్రంధి నానాజీ, నాయకులు గ్రంధి రమేష్, మోటమర్రి సత్యనారాయణమూర్తి, కొత్తగుండు రాంబాబు, గ్రంధి నాగేశ్వరరావు, మోటమార్రి ఆదినారాయణ, గ్రంధి మణికంఠ, గ్రంధి సత్తిబాబు, చెరుకు రామ లింగేశ్వరరావు, అనిల్, గ్రంధి బద్రి సురేష్, కంచర్ల శ్రీనివాస్, చెరుకు రాంబాబు, సుతాపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగం చిరస్మరణీయం

విశాలాంధ్ర - మండపేట : అమరుల త్యాగాలు చిరస్మరణీయంగా నిలుస్తాయని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆయనకు నివాళులర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మండపేట టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపొట్టి శ్రీరాములు ఒక భారతీయ విప్లవకారుడని పేర్కొన్నారు. ఆయన ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశివిశ్వనాథం, వాకచర్ల గుప్తా, సిద్దిరెడ్డి రామన్న, కట్టుమేను వీర్రాజు, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు మందపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజానగరంలో : అమరజీవి పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు ఆశయ సాధన కై ప్రతిఒక్కరు కృషి చెయ్యాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి వెంకన్న బాబు,రాజానగరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల రాంబాబు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన రాజానగరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం జరిగిన వర్ధంతి వేడుకల్లో వారు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణ త్యాగం చేసిన విషయాన్ని అందరూ కొనియాడారు. తొలుత శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కంకటాల మహేష్, కార్యదర్శి కొత్త బాపిరాజు, కోశాధికారి గ్రంధి రాజా, ట్రెజరర్ దవులూరి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు గ్రంధి నానబ్బులు, జిల్లా మహిళా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షురాలు సముద్రాల కల్పన, జిల్లా సంయుక్త కార్యదర్శి దవలూరి లలిత లక్ష్మీ, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కంచి కామాక్షి అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర - అంబాజీపేట : మండలంలోని ముక్కామలలో కామాక్షి అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం స్థానికులు భూమి పూజను నిర్వహించారు. కంచి కామకోటి పీఠం శ్రీ కామాక్షి అమ్మవారి అనుగ్రహం వల్ల ముక్కామల గ్రామంలో సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ అన్నారు. ఇటీవల స్థానికంగా బ్రహ్మసత్రం

నిర్వహించిన దువ్వూరి లక్ష్మినారాయణ సోమయాజులు దంపతులు, ఏలేశ్వరపు రాధాకృష్ణ దంపతులు, భమిడిపాటి శేఖర్ దంపతులు అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వామీజీకి ఘన స్వాగతం పలికారు.